TELANGANA RISING 2047


T-SAT

# టైమ్స్

E-Magazine from T-SAT NETWORK

అక్టోబర్ 2025

Vol. VII, Issue 45












టి-సాట్ అందిస్తున్న
ఉద్యోగ సమాచారంతో..




టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ
మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK

TSAT.TV
OCTOBER 2025
Vol. VII, Issue 45
http:softnet.telangana.gov.in



## ఇ-మ్యాగజైన్



“ప్రపంచ వ్యాప్తంగా బాలికల పట్ల చిన్నచూపు, లైంగిక వేధింపులు, అత్యాచారాలు, హింస, ఆధిపత్య ధోరణి సమాజాభివృద్ధికి అవరోధం కలిగిస్తాయి. నిజానికి ప్రపంచ భవిష్యత్తు, వర్తమానమూ బాలికలదే. సమాజాన్ని మార్చగల శక్తి వారికుంది. టీనేజ్ బాలికల భౌతిక, మానసిక, లైంగిక, పునరుత్పత్తి, ఆరోగ్య సంరక్షణలకు నిధులు కేటాయించడం ద్వారా భవిష్యత్తులో ఆర్థిక, సామాజిక రంగాల్లో లబ్ది పొందవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రతీ రంగంలో ధీర వణితలా, ప్రజ్ఞావనిలా రాణిస్తున్న తరుణంలో బాలికల హక్కుల ఉల్లంఘన, మానవహక్కులకు వ్యతిరేకంగా కోట్లాది మంది ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రపంచానికంతటికి తెలియజేసేందుకు, బాలికలకు అవగాహన పెంచేందుకు, వారిలో సాధికారతను ప్రోత్సహించేందుకు, వారి హక్కులు నెరవేరేందుకు ప్రతీ ఏడాది అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవానికి పిలుపునిచ్చింది ఐక్యరాజ్య సమితి. బహుళ సంక్షోభాల నేపథ్యంలో బాలికల నాయకత్వాన్ని గుర్తించేలా ఈ సంవత్సరం “ది గర్ల్ ఐ యామ్, ది చేంజ్ ఐ లీడ్” అనే అంశాన్ని తీసుకుంది. సవాళ్ళు విసురుతున్న నేటి సమాజంలో బాలికల పాత్రను ఇది నొక్కి చెబుతుంది. ఈ నేపథ్యంలో బాలికల ఆరోగ్యం, పోషకాహారం, చదువు, వివక్షత, స్వేచ్ఛ వంటి అత్యవసరాలను తీర్చాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది.

.

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- పిల్లల భద్రత, పిల్లల లైంగిక వేధింపుల నివారణ: ప్రత్యేక కార్యక్రమం
- ఉత్తమ ఉపాధ్యాయ అవార్డీ రవిరాజ్ మాస్టర్ తో ముఖాముఖి
- ఎన్ఎమ్ఎమ్ఎస్ పోటీ పరీక్షలపై ప్రత్యేక అవగాహన తరగతులు
- లోకాస్ట్ మోడల్ మేకింగ్: వస్తువుల ద్వారా శబ్దాలను రాబట్టే ప్రయోగాలు
- ఐబిపిఎస్ గ్రామీణ బ్యాంకుల పోటీ పరీక్షలపై: టి-సాట్ కార్యక్రమాలు
- ఆర్.ఆర్.బి గ్రూప్-డి పోటీ పరీక్షలపై అవగాహన క్లాసులు
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: శిక్షణా పాఠాలు
- నిరుద్యోగ యువత కోసం ఉద్యోగాలు, ప్రవేశాల సమాచారం
- ఆరోగ్యమిత్ర: స్త్రీ జననేంద్రియ క్యాన్సర్లు పెరుగుతున్నాయా?
- మనోమిత్ర: పేరెంటింగ్ స్టైల్స్ అర్థం చేసుకోవడం ఎలా?
- రైతుమిత్ర: శనగ పంటలో ఆశించే చీడపీడలు-నివారణ చర్యలు
- వచ్చే వారం టి-సాట్ నిపుణ, విద్య ఛానళ్ళ కర్యక్రమాల వివరాలు


## పిల్లల భద్రత, పిల్లల లైంగిక వేధింపుల నివారణ: ప్రత్యేక కార్యక్రమం



తెలంగాణ పిల్లల హక్కుల పరిరక్షణ కమీషన్ ఆధ్వర్యంలో టి-సాట్ వేదికగా పిల్లల భద్రత-పిల్లల లైంగిక వేధింపుల నివారణ అనే అంశంపై ప్రత్యక్ష కార్యక్రమం ప్రసారమైంది. కార్యక్రమంలో పాల్గొన్న పిల్లల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు, చందన మాట్లాడుతూ లైంగిక వేధింపులకు గురవుతున్న పిల్లలు, సంఘటనల గురించి తెలిసిన స్నేహితులు, తల్లిదండ్రులు, తోబుట్టువులు, సమాజంలోని ఇతరులు 1098 నంబరుకు ఫోన్ చేయాలని, అలాగే సంబంధిత అధికారులకు తెలియజేయడం ద్వారా సమస్యలను నిర్మూలించవచ్చని అన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. సునీత క్రిష్ణన్ మాట్లాడుతూ లైంగిక వేధింపులు జరిగే నాలుగు దశలను, సేఫ్ టచ్, అన్సేఫ్ టచ్ లను సమగ్రంగా విశ్లేషించారు. జండర్ ఈక్వాలిటీ కోఆర్డినేటర్, డా. హెచ్. శిరీష మాట్లాడుతూ 10-12 సంవత్సరాల మధ్య దశలో నేర్చుకున్న జీవనశైలి వలన భావిజీవితంలో సురక్షితంగా, బాధ్యతాయుతంగా ఎలా ప్రవర్తించాలో తెలుస్తుందని అన్నారు. సమగ్ర శిక్ష జాయింట్ డైరక్టర్ బి. వెంకట నారాయణమ్మ మాట్లాడుతూ కౌమారదశ లోని సమస్యలను గుర్తించి, వాటిపై అవగాహన కల్పించాలని, నైపుణ్యాలు, విలువలను నేర్పించాలని అన్నారు. కొహిర్ బాలికోన్నత పాఠశాల హెడ్మాస్టర్, ఆర్. శారద వ్యక్తిగత భద్రతా నియమాలను పాటించాలని అన్నారు.

### IBPS

ఐబిపిఎస్ రూరల్ బ్యాంకింగ్ పోటీ పరీక్షలకు సంబంధించిన అవగాహన క్లాసులను ప్రతీరోజు సాయంత్రం నిపుణ ఛానల్ లో, ఉదయం విద్య చానల్ లో ప్రసారం చేస్తున్న...

Continued on page 03

### RRB GROUP - D

రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్-డి పోటీ పరీక్షలకు సంబంధించి టి-సాట్ ప్రసారం చేస్తున్న శిక్షణా తరగతులకు విశేష ఆదరణ లభిస్తోం...

Continued on page 04

### GENREAL STUDIES

జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ శీర్షికన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే ఉద్యోగ పోటీ పరీక్షలన్నింటికి కలిపి అవగాహన తరగతులను టి-సాట్...

Continued on page 06

### AROGYAMITHRA

గర్భాశయము, సర్విక్స్, అండాశయము, వజైనా, వల్వార్ వంటి ఐదు గైనకాలజీ క్యాన్సర్లు మహిళలకు వస్తాయని గైనకాలజిక్ ఆంకాలజిస్ట్ డా. సాయి లక్ష్మీ డయానా...

Continued on page 10

### RAITHUMITHRA

మారుతున్న వాతావరణానికి అనుకూలంగా శనగ పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్యల గురించి ఈ వారం రైతుమిత్ర కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు డా. కె.

Continued on page 12

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డీ రవిరాజ్ మాస్టర్ తో ముఖాముఖి




ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బి. రవిరాజ్ మాస్టర్ తో ముఖాముఖి కార్యక్రమాన్ని టి-సాట్ ప్రసారం చేసింది. ఆ సందర్భంగా 2025 రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రవిరాజ్ మాట్లాడుతూ తాను ముందు లీడర్ ను కావాలనుకున్నానని, కాని, విద్యార్థులను నాయకులుగా చేసి వారి ద్వారా సమాజంలో మార్పులను తీసుకురావాలనే ధ్యేయంతో టీచర్ అయానని పేర్కొన్నారు. తాను ఉమ్మడి కుటుంబం నుండి రావటం వలన అనేక విలువలను నేర్చుకున్నానని అన్నారు. పిల్లలను సరైన దారిలో పెట్టవలసిన బాధ్యత గురువులదేనని అన్నారు. పిల్లల్లో ఉత్సుకతను పెంచడానికి తాను ఆటల ద్వారా విద్యను నేర్పి వారి అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పాఠశాలల్లోని ఉపాధ్యాయులంతా సమష్టిగా కృషి చేసి ప్రభుత్వ పాఠశాలలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని రవిరాజ్ మాస్టర్ సూచించారు.

## చరిత్రలో ఈ రోజు అక్టోబర్ 06

- నెహ్రూ జంతుప్రదర్శనశాల హైదరాబాదు లో స్థాపించబడినది – 1963
- భారతదేశానికి చెందిన సుప్రసిద్ధ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త మేఘనాధ్ సాహా జననం – 1893
- జవహర్‌లాల్ నెహ్రూ ఖడక్వాస్లాలో నేషనల్ డిఫెన్స్ అకాడమీకి పునాది వేశారు – 1949
- ఇండియన్ పీనల్ కోడ్, భారతీయ శిక్షాస్మృతి చట్టమైన రోజు – 1860
- మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, నిజాం విమోచనోద్యమకారుడు భీంరెడ్డి సత్యనారాయణరెడ్డి మరణం – 2012
- తెలుగు సినిమా దర్శకుడు చిత్తజల్లు పుల్లయ్య (సి.పుల్లయ్య) మరణం – 1967

## ఎన్ఎమ్ఎమ్ఎస్ పోటీ పరీక్షలపై ప్రత్యేక అవగాహన తరగతులు




ఎనిమిదవ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ఆర్థిక సహాయాన్ని అందించే మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రతీ ఏటా టి-సాట్ శిక్షణా తరగతులను ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సంవత్సరం 23 నవంబరున జరగబోయే ఎన్ఎమ్ఎమ్ఎస్ పరీక్షల కోసం టి-సాట్ ప్రసారం చేసిన గతవారం పాఠాలను పరిశీలిద్దాం. మ్యాథ్స్ లో భాగంగా అసర్షన్ అండ్ రీజన్, మెంటల్ ఎబిలిటీకి సంబంధించిన నాన్ వెర్బల్ సిరీస్, క్లాసిఫికేషన్, నంబర్ సిస్టమ్ మొదలైన పాఠాలు ప్రసారమయ్యాయి. బయాలజీ సబ్జెక్టులో మైక్రో ఆర్గానిజమ్స్, డిఫరెంట్ ఎకోసిస్టమ్స్, రీప్రొడక్షన్ ఇన్ యానిమల్స్ పాఠాలను పరీక్షలో అడగబోయే ప్రశ్నలను ఆధారంగా చేసుకొని నిపుణులు బోధించారు.

"పుట్టుకతోనే జీవితం పూలవనం కాదు, ప్రతి మొక్కా మనమే నాటుకుని అందమైన ఉద్యానవనంగా మార్చుకోవాలి" – ప్లేటో

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# NMMS

| |
|---|
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Assertion and Reason \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Biology - Micro Organisms (Part-1) \| T-SAT |
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Series (Non Verbal) \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Biology - Micro Organisms (Part-2) \| T-SAT |
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Series (Non Verbal) (Part-2) \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Biology - Micro Organisms (Part-3) \| T-SAT |
| NMMS - MAT (Mental Ability Test) Scholarship Exam - 2025 \| Classification \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Biology - Different Ecosystems (వివిధ ఆవరణ వ్యవస్థలు) \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Maths - Number System (Part-1) \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Biology - Reproduction in Animals \| T-SAT |
| NMMS - MAT (Mental Ability Test) Scholarship Exam - 2025 \| Plying With Numbers (Part-1) \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Biology - Our Food \| T-SAT |

## లోకాస్ట్ మోడల్ మేకింగ్: వస్తువుల ద్వారా శబ్దాలను రాబట్టే ప్రయోగాలు




మన ఇంటి ప్రాంతంలో లభించే వస్తువులతో సౌండ్ కు సంబంధించిన మోడల్స్ ను తయారుచేసి ప్రయోగాలను ఎలా చేయవచ్చో ఈ వారం లోకాస్ట్ మోడల్ మేకింగ్ లో చేసి చూపించారు అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్, ఎజిఎమ్ పి. మంజునాథ్. ఇందులో విద్యార్థిణులు భాగ్యశ్రీ, ప్రవళికలు పాల్గొన్నారు. ప్రకంపనం కలగడం ద్వారా ధ్వని పుడుతుందని వివరించారు. అందుకు ఒక స్ట్రా తో మోడల్ ను తయారుచేసి ప్రయోగాన్ని చేసి ధ్వనిని పుట్టించారు. అలాగే ఎక్కువ, తక్కువ శబ్దం ఎలా పుడుతుందో, పౌన:పున్యం ఎలా మారుతుందో నిరూపించే వివిధ ప్రయేగాలను చేసి చూపించారు. మరికొన్ని ప్రయోగాలలో డ్రాయింగ్ షీట్, ప్లాస్టిక్ షీట్ ఇంకా బూరను తీసుకొని వాటి ద్వారా వివిధ రకాల శబ్దాలను ఎలా రాబట్టవచ్చో వివరించారు.

## ఐబిపిఎస్ గ్రామీణ బ్యాంకుల పోటీ పరీక్షలపై: టి-సాట్ కార్యక్రమాలు



ఐబిపిఎస్ రూరల్ బ్యాంకింగ్ పోటీ పరీక్షలకు సంబంధించిన అవగాహన క్లాసులను ప్రతీరోజు సాయంత్రం నిపుణ ఛానల్ లో, ఉదయం విద్య చానల్ లో ప్రసారం చేస్తున్నది టి-సాట్. ఔత్సాహిక పోటీదారులు సమయానుకూలంగా పరిశీలించడానికి అనుకూలంగా టి-సాట్ వివిధ యాప్ లలో వీటిని నిక్షిప్తం చేయడం జరిగింది. అలాంటి అవగాహన క్లాసులు గతవారం ప్రసారమైన వాటిని పరిశీలిద్దాం. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో బోట్స్ అండ్ స్ట్రీమ్స్, పైప్స్ అండ్ సిస్టర్న్స్, సింపుల్ ఇంటరెస్ట్, యావరేజెస్ వంటి పాఠాలు ప్రసారమవగా, బ్యాంకింగ్ ఎవేర్నెస్ లో భాగంగా ఆర్బీఐఎస్ మానిటరీ పాలసీ, క్యాపిటల్ మార్కెట్, స్టాక్ మార్కెట్ టెర్మినాలజీ, కంప్యూటర్ నాలెడ్జ్ లో ఎమ్ ఎస్ ఆఫీస్, వర్డ్ పాఠాలు ప్రసారమయ్యాయి.


"గెలవకపోవడం ఓటమి కాదు, మళ్లీ ప్రయత్నించకపోవడమే నిజమైన ఓటమి" – సిసిరో


Continuation...

# IBPS

| |
|---|
| IBPS Crash Course - Quantitative Aptitude - Boats & Streams \| T-SAT |
| IBPS Crash Course - Banking Awareness - RBIS Monetary Policy (part-1) \| T-SAT |
| IBPS Crash Course - Banking Awareness - RBIS Monetary Policy (part-2) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Pipes & Cisterns \| T-SAT |
| IBPS Crash Course - Banking Awareness - Indian Financial System \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Simple Interest \| T-SAT |
| IBPS Crash Course - Banking Awareness - Capital Market & Other Stock Exchanges \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Compound Interest \| T-SAT |
| IBPS Crash Course - Financial Awareness - Stock Market Terminology (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Averages \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - MS Office - MS Word \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Time & Distance \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Ms Office - Ms ExcEL \| T-SAT |

## ఆర్.ఆర్.బి గ్రూప్–డి పోటీ పరీక్షలపై అవగాహన తరగతులు




రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్–డి పోటీ పరీక్షలకు సంబంధించి టి–సాట్ ప్రసారం చేస్తున్న శిక్షణా తరగతులకు విశేష ఆదరణ లభిస్తోంది. దక్షిణ మధ్య రైల్వే జోన్ లో పరీక్షకు హాజరవుతున్న ఔత్సాహిక అభ్యర్ధులను దృష్టిలో పెట్టుకొని వారికి అర్ధమయ్యేందుకు తెలుగు మాధ్యమంలో అవగాహన తరగతులు ప్రసారం చేస్తోంది టి–సాట్. గతవారం ప్రసారమైన కార్యక్రమాలలో జనరల్ నాలెడ్జ్ సబ్జెక్టుకు సంబంధించి ఇండియాలో పండుగలు, భూభౌతిక సూచనలు, స్పేస్ క్రాఫ్ట్, ప్రభుత్వ పథకాలను నిపుణులు వివరించారు. రీజనింగ్ లో భాగంగా కౌంటింగ్ నంబర్ ఆఫ్ ఫిగర్స్, డాట్ లొకేషన్, మిర్రర్ అండ్ వాటర్ ఇమేజ్, సిల్లోజిజమ్, స్టేట్మెంట్ వంటి పాఠాలను విశ్లేషించారు. ఇండియన్ పాలటీలో ఫీచర్స్, షెడ్యూల్స్, భారత పౌరసత్వం, కేంద్రపాలిత ప్రాంతాలు, ప్రాథమిక హక్కులను వివరించారు. ఇండియన్ హిస్టరీలో ఆర్యన్ సంస్కృతి, షోడశ మహాజనపదాలు, బుద్దిజం, జైనిజం, విదేశీ దండయాత్రలు

# RRB GROUP - D 2025

| |
|---|
| RRB Group - D \| General Knowledge - Chatbots, Robots & AI \| T-SAT |
| RRB Group - D \| Reasoning (Non-Verbal) - Counting Number of Figures (Part-2) \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient)- Aryan Culture (ఆర్యుల సంస్కృతి) (Part-3) \| T-SAT |

“అన్ని సంపదల కన్నా సంతృప్తి ఉత్తమమైనది” – బుద్ధుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...


# RRB GROUP - D 2025

| |
|---|
| RRB Group D - Indian Polity & Constitution - Features \| T-SAT |
| RRB Group - D \| General Knowledge - Festivals of India (Part-1) \| T-SAT |
| RRB Group - D \| Reasoning (Non-Verbal) - Dot Location \| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - Schedule \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient) - Shodas Mahajanapadas (షోడశ మహాజనపదాలు) \| T-SAT |
| RRB Group - D \| General Knowledge - Festivals of India (Part-2) \| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - Preamble \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient) - New Religion Buddhism (బౌద్ధ మతము) (Part-1) T-SAT |
| RRB Group - D \| Reasoning (Non-Verbal) - Mirror & Water Image \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient) - New Religion Buddhism (బౌద్ధ మతము) (Part-2) T-SAT |
| RRB Group - D \| General Knowledge - Geographical Indications \| T-SAT |
| RRB Group - D \| Logical Reasoning - Syllogism (Part-1) \| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - Union and Its Territories \| T-SAT |
| RRB Group - D \| Logical Reasoning - Syllogism (Part-2) \| T-SAT |
| RRB Group - D \| General Knowledge - Space Crafts and Space Missions \| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - Indian Citizenship \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient) - New Religions - Jainism (జైన మతము) \| T-SAT |
| RRB Group - D \| General Knowledge - Governament Schemes \| T-SAT |
| RRB Group - D \| Logical Reasoning - Statement - Assumption \| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - Fundamental Rights (Part-1) \| T-SAT |
| RRB Group - D \| Indian History (Ancient) - Foreign Invasions (విదేశీ దండయాత్రలు) \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: శిక్షణా పాఠాలు

జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ శీర్షికన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే ఉద్యోగ పోటీ పరీక్షలన్నింటికి కలిపి అవగాహన తరగతులను టి-సాట్ రూపొందించి ప్రసారం చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ప్రతీ రోజు ప్రసారం చేస్తున్న శిక్షణా తరగతులలో ఈ వారం సైన్స్ అండ్ టెక్నాలజీలో ఎనర్జీ రిసోర్సెస్, న్యూక్లియర్ సెక్టార్, కంప్యూటర్స్ మొదలైన పాఠాలను నిపుణులు వివరించారు. తెలంగాణ ఉద్యమంలో ముల్కీ ఉద్యమ ఆవిర్భావం, మిలటరీ-పౌర పరిపాలన, హైదరాబాద్ సంస్థానం విలీనం, బూర్గుల రామక్రిష్ణారావు ప్రభుత్వం, భూదానోద్యమం వంటి పాఠాలు ప్రసారమయ్యాయి. ఇండియన్ జాగ్రఫీలో మినరల్స్, ఇండస్ట్రీస్, ఇండియా-ట్రాన్స్పోర్ట్, ఇండియా-ఎలక్ట్రిసిటీ పాఠాలను సమగ్రంగా నిపుణులు వివరించారు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో ప్రోఫిట్ అండ్ లాస్, సింపుల్ ఇంటరెస్ట్, కాంపౌండ్ ఇంటరెస్ట్, టైమ్ అండ్ వర్క్ పాఠాలను పోటీ పరీక్షలకు అనుగుణంగా నిపుణులు బోధించారు.




| GENERAL STUDIES |
|---|
| General Science - Science & Technology - Energy Resources (శక్తి వనరులు) (Part-1) \| GS for All CE |
| Telangana Geography - Minerals (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Profit & Loss (Part-3) \| General Studies for All CE \| T-SAT |
| Telangana Movement - ముల్కీ ఉద్యమం ఆవిర్భావం \| General Studies for All Competitive Exams |
| General Science - Science & Technology - Energy Resources (శక్తి వనరులు) (Part-2) \| GS for All CE |
| Telangana Movement - మిలిటరీ పరిపాలన మరియు పౌర పరిపాలన \| General Studies for CE \|T-SAT |
| Indian Geography- Industries (పరిశ్రమలు)(Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Simple Interest (Part-1) \| General Studies for All CE \| T-SAT |
| Indian Geography- Industries (పరిశ్రమలు)(Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Simple Interest (Part-2) \| General Studies for All CE \| T-SAT |
| General Science - Science & Technology - Energy Resources (శక్తి వనరులు) (Part-3) \| GS for All CE |
| Telangana Movement - Hyderabad Samsthanam Vilinam \| General Studies for All CE \|T-SAT |
| General Science - Science & Technology - Nuclear Sector (అణురంగం) (Part-1) \| GS for All CE |
| Indian Geography- India-Transport (భారత దేశం-రవాణా సౌకర్యాలు) (Part-1) \| General Studies for All CE |

"నడవకుండా కూర్చుంటే గమ్యం దరిచేరదు, అలాగే ప్రణాళిక లేకుండా పని చేస్తే ఫలితం ఉండదు" – రూజ్‌వెల్ట్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

| |
|---|
| Quantitative Aptitude - Arithmetic - Compound Interest (Part-1) \| General Studies for All CE \| T-SAT |
| Telangana Movement - బూర్గుల రామకృష్ణా రావు ప్రభుత్వం - చర్యలు \| General Studies for All CE |
| General Science - Science & Technology - Nuclear Sector (అణురంగం) (Part-2) \| GS for All CE \| T-SAT |
| Indian Geography- India-Transport (భారత దేశం-రవాణా సౌకర్యాలు) (Part-2) \| General Studies for All CE |
| Quantitative Aptitude - Arithmetic - Compound Interest (Part-2) \| General Studies for All CE \| T-SAT |
| Telangana Movement - Bhudaanodhyamam (భూదానోద్యమం) \| General Studies for All CE |
| General Science - Science & Technology - Computers - ICT (Part-1) \| General Studies for All CE |
| Telangana Movement - 1952 Mulki Udyamam \| General Studies for All Competitive Exams |
| Indian Geography - India - Electricity (భారత దేశం - విద్యుత్ శక్తి) (Part-1) \| GS for All CE \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Time and Work (Part-1) \| General Studies for All CE \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు – అక్టోబర్ 07

- రాజ్ బహదూర్ గౌర్ (మొదటి తరం కమ్యూనిస్ట్ నాయకుడు మరియు ప్రముఖ ట్రేడ్ యూనియన్ వాది) మరణం – 2011
- ఎస్. ఆర్. శంకరన్ (Retired IAS, సామాజిక కార్యకర్త) మరణం – 2010
- జర్మన్ డెమోక్రటిక్ రిపబ్లిక్ స్థాపించబడింది – 1949
- కలకత్తా లో మిషనరీస్ ఆఫ్ చారిటి, మదర్ తెరెసా చే ప్రారంభం – 1950
- టాటా గ్రూప్ యొక్క రూ.2000 కోట్ల నానో కార్ ప్రాజెక్ట్ గుజరాత్ అహ్మదాబాద్ జిల్లాలోని సనంద్ కు వెళ్ళింది – 2008
- సిక్కుల పదవ, చివరి గురువు, గురు గోవింద సింగ్ మరణం – 1708
- నవజీవన్ పత్రికను మహాత్మా గాంధీ ప్రారంభించాడు – 1919
- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పుట్టినరోజు – 1952
- గజల్ గాయని బేగం అక్తర్ జననం – 1914
- భారతదేశంకు చెందిన మోడల్, నటి యుక్తా ముఖీ పుట్టినరోజు – 1977

"గెలవగలనని నమ్మకం లేనివాడు మానసికంగా ఆటకు ముందే ఓడిపోతాడు" – బ్రూస్‌లీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# నిరుద్యోగ యువత కోసం ఉద్యోగావకాశాల సమాచారం

## ఉద్యోగాలు :

- స్టాఫ్ సెలక్షన్ కమిషన్ – ఢిల్లీ పోలీస్, సెంట్రల్ ఆర్మ్ డ్ పోలీస్ ఫోర్సెస్ లో సబ్ ఇన్స్పెక్టర్ పోస్టులు
- దక్షిణ మధ్య రైల్వేలో స్పోర్ట్స్ అండ్ గైడ్స్ కోటాలో గ్రూప్– సి, డి పోస్టులు
- సూరత్ – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో గ్రేడ్–1, 2 , అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు
- సూరత్ – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో డిప్యూటీ రిజిస్ట్రార్, లైబ్రరీ ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్, జేఈ, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు
- చెన్నై – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నాన్ టీచింగ్ పోస్టులు
- భాస్కరాచార్య నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ స్పేస్ అప్లికేషన్స్ అండ్ జియో–ఇన్ఫర్మేటిక్స్ లో యంగ్ ప్రొఫెషనల్స్ పోస్టులు
- ఇండియన్ బ్యాంక్ లో స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు
- భాస్కరాచార్య నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ స్పేస్ అప్లికేషన్స్ అండ్ జియో–ఇన్ఫర్మేటిక్స్ లో యంగ్ ప్రొఫెషనల్స్ పోస్టులు
- స్టాఫ్ సెలక్షన్ కమిషన్ – ఢిల్లీ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ పోస్టులు
- స్టాఫ్ సెలక్షన్ కమిషన్ – ఢిల్లీ పోలీస్ కానిస్టేబుల్(డ్రైవర్)లో సబ్ ఇన్స్పెక్టర్ పోస్టులు
- యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లో నాన్ టీచింగ్ పోస్టులు
- మంగళగిరి– ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ఫ్యాకల్టీ పోస్టులు
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ – రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ లో ఫార్మసీ ఆఫీసర్ పోస్టులు
- మంగళగిరి– ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో సీనియర్ రెసిడెంట్ పోస్టులు
- హైదరాబాద్ – డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ లో అప్రెంటిస్ పోస్టులు
- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో గ్రూప్– ఎ, బి గెజిటెడ్ ఇంజినీర్ పోస్టులు
- పాట్నా రైల్వే రిక్రూట్ మెంట్ సెల్ – ఈస్ట్ సెంట్రల్ రైల్వేలో అప్రెంటిస్ పోస్టులు
- న్యూఢిల్లీ – హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ లో డిప్యూటీ జనరల్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్, సీనియర్ మేనేజర్ తదితర పోస్టులు

"నేడు అబద్ధం ఆడితే అది నిన్ను రేపు కూడా అబద్ధం ఆడించే దుస్థితికి తీసుకువస్తుంది" – శ్రీశ్రీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# నిరుద్యోగ యువత కోసం ఉద్యోగావకాశాల సమాచారం

## ఉద్యోగాలు :

- ఢిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులో ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ) పోస్టులు
- సంగారెడ్డి – భారత్ డైనమిక్స్ లిమిటెడ్ లో అప్రెంటిస్ పోస్టులు
- జమ్మూ – ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ తదితర పోస్టులు
- సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్స్డ్ కంప్యూటింగ్ లో ప్రాజెక్ట్ ఇంజినీర్ పోస్టులు
- బాలాసోర్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ – ప్రూఫ్ అండ్ ఎక్స్ పర్ మెంటల్ ఎస్టాబ్లిష్ మెంట్ లో గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్ పోస్టులు
- ముంబై – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జూనియర్ మెకానిక్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, గ్రాడ్యుయేట్ టీచర్ తదితర పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల. మొత్తం ఖాళీలు – 53, చివరి తేదీ: నవంబర్ 7
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ, సాధికారత కార్యాలయం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడీ హెల్పర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల. మొత్తం ఖాళీలు – 53, చివరి తేదీ: అక్టోబర్ 14
- రైల్వే రిక్రూట్ మెంట్ సెల్ – నార్త్ వెస్ట్రన్ రైల్వేలో యాక్ట్ అప్రెంటిస్ పోస్టులు

## ప్రవేశాలు :

- హైదరాబాద్ – ఏపీ కాలేజ్ జర్నలిజంలో పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం, డిప్లొమా ఇన్ జర్నలిజం కోర్సుల్లో ప్రవేశాలు
- న్యాయ విశ్వ విద్యాలయాల్లో కామన్ లా అడ్మిషన్ టెస్ట్(క్లాట్-2026)లో యూజీ, పీజీ ప్రవేశాలు
- బాంబే – ఇండియన్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ – యూసీడ్(సీఈఈడీ)...అండర్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ ఫర్ డిజైన్ లో బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ కోర్సుల్లో ప్రవేశాల భర్తీకి ప్రకటన విడుదల. చివరి తేదీ: అక్టోబర్ 31, ఎంట్రన్స్ టెస్ట్: 18-01-26

## స్కాలర్ షిప్:

- సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ లో సింగిల్ గర్ల్ చైల్డ్ మెరిట్ స్కాలర్షిప్ ప్రవేశాలు

"నేడు అబద్ధం ఆడితే అది నిన్ను రేపు కూడా అబద్ధం ఆడించే దుస్థితికి తీసుకువస్తుంది" – శ్రీశ్రీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## చరిత్రలో ఈ రోజు– అక్టోబర్ 08

| |
|---|
| ♦ భారత స్వాతంత్ర్య సమర యోధుడు మరియు రాజకీయ నాయకుడు లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ మరణం – 1979 |
| ♦ స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, కళాకారుడు అడివి బాపిరాజు జననం – 1895 |
| ♦ కె. బాలగోపాల్ మరణం ( పౌర హక్కుల కార్యకర్త ) – 2009 |
| ♦ మున్షి ప్రేమ్‌చంద్ ( హిందీ నవలా రచయిత ) మరణం – 1936 |
| ♦ భారతీయ వైమానిక దళం ఏర్పాటయింది – 1932 |
| ♦ ఆర్థిక శాస్త్రవేత్త మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి, వాసిరెడ్డి శ్రీకృష్ణ జననం – 1902 |
| ♦ భోగరాజు నారాయణమూర్తి, ప్రసిద్ధ నవలా రచయిత మరియు నాటక రచయిత, పుట్టినరోజు – 1891 |

## ఆరోగ్యమిత్ర: స్త్రీ జననేంద్రియ క్యాన్సర్లు పెరుగుతున్నాయా?



గర్భాశయము, సర్విక్స్, అండాశయము, వజైనా, వల్వార్ వంటి ఐదు గైనకాలజీ క్యాన్సర్లు మహిళలకు వస్తాయని గైనకాలజిక్ ఆంకాలజిస్ట్ డా. సాయి లక్ష్మీ దయానా అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో స్త్రీ జననేంద్రియ క్యాన్సర్లు పెరుగుతున్నాయా? అనే అంశంపై డాక్టర్ సాయి లక్ష్మీ మాట్లాడుతూ భయం, ఖర్చుకు వెనుకాడడం, నిర్లక్ష్యాల మూలంగా హాస్పిటల్స్ కు మహిళలు రావడం లేదన్నారు. సర్వికల్ క్యాన్సర్లు భారతదేశంలో అధికంగా ఉన్నాయని, ఇటీవల కాలంలో పిసిఒడి క్యాన్సర్ అధికమవుతున్నదని అన్నారు. జీవనశైలిలో మార్పులు, ఆహారం, వ్యాయామం లేకపోవడం, అధిక బరువు, ఒత్తిడి, ఆలస్యంగా పిల్లలు పుట్టడం, పుట్టినా పాలివ్వక పోవడం, అసలు పుట్టకపోవడం వంటి కారణాలతో క్యాన్సర్లు సంక్రమిస్తున్నాయని అన్నారు. జన్యుపరంగా క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఏదైనా మొదటిదశలోనే క్యాన్సర్ ను గుర్తించగలిగితే నయం చేయవచ్చని పేర్కొన్నారు.

## చరిత్రలో ఈ రోజు– అక్టోబర్ 09

| |
|---|
| ♦ ప్రపంచ తపాలా దినోత్సవం |
| ♦ దక్షిణ అమెరికా ఖండపు విప్లవకారుడు మరియు రాజకీయ నాయకుడు చే గెవారా మరణం – 1967 |
| ♦ హైదరాబాదు రైల్వే స్టేషను ప్రారంభం – 1874 |
| ♦ ప్రాదేశిక సైన్యాన్ని ప్రారంభించారు – 1949 |
| ♦ కాన్షి రామ్ మరణం (బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు) – 2006 |

"అసమర్థులకు అవరోధాలుగా కనిపించేవి, సమర్థులకు అవకాశాలుగా కనిపిస్తాయి" – రవీంద్రనాథ్ ఠాగూర్

All Rights Reserved Copyrights ©2019 by SoFTNET
Continuation...

## చరిత్రలో ఈ రోజు – అక్టోబర్10

- జాతీయ పోస్ట్ ఆఫీస్ డే / జాతీయ తపాలా కార్యాలయము రోజు
- ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం
- మరణశిక్షకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం
- ప్రముఖ భారతీయ రచయిత ఆర్.కె. నారాయణ్ జననం – 1906
- ప్రఖ్యాతిగాంచిన భారతీయ గజల్ గాయకుడు జగ్జీత్ సింగ్ మరణం – 2011
- ఎస్.ఆర్ బొమ్మాయి మరణం (కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి) – 2007
- తెలుగు నటుడు, కామెడియన్ అలీ పుట్టినరోజు – 1967
- తెలుగు చిత్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి పుట్టినరోజు - 1973

## మనోమిత్ర: పేరెంటింగ్ స్టైల్స్ అర్థం చేసుకోవడం ఎలా?




పిల్లల సంరక్షణ అనేది గర్భస్థ దశ నుంచి మొదలై జీవితం అంతమయ్యే వరకు ప్రభావం చూపించే ఒక ముఖ్యమైన కారకం అని ఐ.ఎమ్.హెచ్ క్లినికల్ సైకాలజిస్ట్ డా.సి. వెంకట సుబ్బయ్య అన్నారు. మనోమిత్ర కార్యక్రమంలో పేరెంటింగ్ స్టైల్స్ అర్థం చేసుకోవడం ఎలా? అనే అంశంపై సైకాలజిస్ట్ మాట్లాడుతూ తల్లిదండ్రులు మానసికంగా, సామాజికంగా సంసిద్ధమై పిల్లలను కంటున్నారా అనే ప్రశ్న మనోవిజ్ఞాన శాస్త్రంలో ప్రధానమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. జీవసంబంధంగా ఆలోచిస్తే శిశువు పుట్టిన తరువాత నుంచి తల్లిదండ్రుల పాత్ర, నియమ నిబంధనలు, ప్రేమాభిమానాలు, ఆదరణ, వాత్సల్యాలు అనేవి పేరెంటింగ్ లో అద్భుతమైన జీవన ప్రమాణాలకు నిదర్శనమని అన్నారు. జ్ఞానాభివృద్ధికి మార్గదర్శకాలైన అభ్యసనా విధానాలు, భావోద్వేగాలకు పునాది పిండదశలోనే ఏర్పడతాయని వివరించారు. కాబట్టి ఈ దశనుంచే తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## చరిత్రలో ఈ రోజు – అక్టోబర్ 11

- భారత స్వాతంత్ర్య సమర యోధుడు మరియు రాజకీయ నాయకుడు లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జననం – 1902
- అంతర్జాతీయ బాలికా దినోత్సవం (UNO)
- ప్రముఖ భారతీయ సినిమా నటుడు అమితాబ్ బచ్చన్ పుట్టినరోజు – 1942
- నిజాం పరిపాలకులలో ఐదవ అసఫ్ జాహీ రాజు అఫ్జల్ ఉద్దౌలా జననం - 1827

“శత్రువులోనైనా మంచి గుణాలు ఉంటే వాటిని ప్రశంసించాలి, మనం గ్రహించాలి” – చాణక్యుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## రైతుమిత్ర: శనగ పంటలో ఆశించే చీడపీడలు–నివారణ చర్యలు



మారుతున్న వాతావరణానికి అనుకూలంగా శనగ పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్యల గురించి ఈ వారం రైతుమిత్ర కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు డా. కె. రాజశేఖర్ తెలియజేశారు. శనగ సాగుకు అనుకూలమైన నేల, విత్తనల ఎంపిక, విత్తన శుద్ధి పద్ధతులు, వాటిలో వచ్చే పేనుబంక, రసం పీల్చే, ఆకుతొలుచు, శనగ పచ్చ, రబ్బరు పురుగులు, తెగుళ్ల నివారణ చర్యలు, సస్యరక్షణ యాజమాన్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు సలహాలు, సూచనలు అందించారు. తెలంగాణ రాష్ట్రంలో శనగ సాగు తగ్గడానికి కారణాలు తెలుపుతూ, సరైన సమయంలో ఎకరానికి ఎంత మోతాదులో రసాయన ఎరువులను వాడాలో వివరించారు. చివరిగా శనగ పంటను అక్టోబర్ మాసంలో సరైన విత్తన రకాలను ఎంచుకొని విత్తనోత్పత్తి చేసి విత్తుకోవడం ద్వారా ఎక్కువ లాభం పొందవచ్చన్నారు.

## చరిత్రలో ఈ రోజు – అక్టోబర్ 12

- ప్రపంచ కీళ్ళనొప్పులు (ఆర్థరైటిస్) రోజు
- సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది – 2005
- కెకె బిర్లా (భారత పారిశ్రామికవేత్త) జయంతి – 1918
- స్పెయిన్ జాతీయ దినోత్సవం
- ప్రముఖ సోషలిస్టు నాయకుడు, సిద్ధాంతకర్త రామమనోహర్ లోహియా మరణం – 1967
- వైజాగ్ హుదుద్ తుఫాను వచ్చింది – 2014
- భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు విజయ్ మర్చంట్ జయంతి – 1911
- భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు అశోక్ మన్కడ్ జయంతి – 1946
- భారతీయ సినీ నటి స్నేహ పుట్టినరోజు – 1981

"శ్రద్ధగలవాడు మాత్రమే విద్యల్లో నేర్పు పొందగలడు" – సర్వేపల్లి రాధాకృష్ణన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

అక్టోబర్ 13th Rythumithra

04:00PM – 05:00PM

అక్టోబర్ 15th Saagu Chattalu

04:00PM – 05:00PM

అక్టోబర్ 16th MANO MITHRA

04:00PM – 05:00PM

అక్టోబర్ 17th Aarogya Mithra

04:00PM – 05:00PM

అక్టోబర్ 18th Vyavasayam

04:00PM – 05:00PM

అక్టోబర్ 19th Spoorthy

11:00AM – 12:00PM



"గెలవకపోవడం ఓటమి కాదు, మళ్లీ ప్రయత్నించకపోవడమే నిజమైన ఓటమి" – సిసిరో

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| Horticulture 04:00PM – 05:00PM<br>అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 19 వరకు<br>VYAVASAYAM SPECIAL 05:00AM – 06:00AM<br>అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 19 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM<br>అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 19 వరకు<br>CURRENT AFFAIRS 01:30PM – 02:00PM<br>అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 19 వరకు DR. BRAOU<br>02:00PM – 03:00PM<br>అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 19 వరకు<br>RRB GROUP-D 05:00PM – 05:30PM<br>05:30PM – 06:00PM 06:00PM – 06:30PM<br>06:30PM – 07:00PM<br>అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 19 వరకు IBPS/RRB<br>07:00PM – 07:30PM 07:30PM – 08:00PM<br>08:00PM – 09:00PM | అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 19 వరకు RRB GROUP-D 05:00AM – 05:30AM<br>05:30AM – 06:00AM 06:00AM – 06:30AM 06:30AM – 07:00AM<br>అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 19 వరకు IBPS/RRB 07:00AM – 07:30AM<br>07:00AM – 08:00AM 08:00AM – 09:00AM<br>అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 19 వరకు SIET 10:00AM - 10:30AM<br>10:30AM - 11:00AM 12:30PM - 01:00PM<br>01:55PM - 02:25PM 02:40PM - 03:10PM<br>03:35PM - 04:05PM 04:10PM - 04:40PM<br>అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 19 వరకు NMMS<br>11:00AM - 11:30AM 11:30AM - 12:00PM<br>అక్టోబర్ 19th AAROGYAMITHRA 11:00AM - 12:00PM<br>అక్టోబర్ 19th MANOMITHRA 12: 00PM – 01:00PM<br>అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 19 వరకు DR. BROAU<br>01:00PM – 01:55PM<br>అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 19 వరకు CURRENT AFFAIRS<br>03:10PM – 03:35PM అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 19 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS 05:00PM - 05:30PM<br>05:30PM - 06:00PM 09:00PM - 09:30PM<br>09:30PM - 10:00PM సెప్టెంబర్ 13th Spoorthy 05:00PM – 06:00PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
Subscribe
https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook
https://www.facebook.com/tsatnetwork
Follow us on X
https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET